జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 22 సెప్టెంబర్ 2026 పేజీలు:12





**చేనేత రంగ అభ్యున్నతికి బాపూజీ కృషి మరువలేనిది**
- మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

2

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి

## - డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

## - ఎస్సై తేజస్విని.



**నడిగూడెం, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని బుధవారం లోపు పూర్తి చేయాలని ఎస్సై తేజస్విని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిమజ్జన కార్యక్రమాలపై ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు సోమవారం తెలిపారు. మండల పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలకు డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఎస్సై స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులకు సహకరించాలని ఎస్సై తేజస్విని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



# జూలూరు పీఏసీఎస్‌కు కొత్త పాలకవర్గం.. ఘనంగా ప్రమాణ స్వీకారం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

మండలంలోని జూలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సహకార అధికారి నాగార్జున, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సురేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.పీఏసీఎస్ జూలూరు చైర్మన్‌గా కల్లెం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్‌గా మేకల రమేష్‌గౌడ్‌తో పాటు డైరెక్టర్లుగా కొత్తపల్లి శ్రీశైలం, బొచ్చు యాదమ్మ, సందేని కిషన్, జంగయ్య, పక్కీర్ మల్లారెడ్డి, అందేలా విజయ, జడల అంజయ్య, పల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, బొబ్బల సుభాష్‌రెడ్డి, దుర్గం శ్రీశైలం, రామావత్ కిషన్ ప్రమాణ స్వీకారం చేశారు.

మిగతా 2 లో

# చేనేత రంగ అభ్యున్నతికి బాపూజీ కృషి మరువలేనిది

మొదటిపేజీ తరువాయి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రాంగణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు భారత లవ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంతో పాటు చేనేత రంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. చేనేత కళాకారుల సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సీత శ్రీశైలం, కోశాధికారి కోడి బిక్షపతి, మేనేజర్ ఆంజనేయులు, సిబ్బంది శ్రీనివాస్, చేనేత కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మహంకాళి యూత్ కమిటీ "మహా అన్నదానం"

## - అన్న ప్రసాద దాత...

## - మారగోని భవాని గణేష్,ఏడవ డివిజన్ కార్పొరేటర్.



**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

గణేష్ నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని 7వ డివిజన్ కార్పొరేటర్ మారగోని భవాని గణేష్ అన్నారు. నల్లగొండ పట్టణం ఏడవ డివిజన్ శాంతినగర్ కాలనీ ముషశీపల్లి రోడ్ లో గల మహంకాళి యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏడో డివిజన్ కార్పొరేటర్ భవాని గణేష్ సోమవారం గణపతికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి. అన్నదాన మహా ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని, ఉత్సవాల సందర్భంగా ప్రజలందరూ ఐకమత్యంతో పాల్గొనడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మహంకాళి యూత్ గణేష్ కమిటీ అధ్యక్షులు రుద్రాక్ష వెంకన్న, మరియు కమిటీ సభ్యులు.. కోమటిరెడ్డి ఉపేందర్ రెడ్డి,దాసరి రాము, శిరసవాడ ఆంజనేయులు, దేరంగుల రాంబాబు, పగిళ్ల రమేష్, రుద్రాక్ష వేణు, కోమటిరెడ్డి మనిష్కర్, శ్రీను, మొండికత్తి శివ,స్థానిక కాలనీవాసులు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# జూలూరు పీఏసీఎస్‌కు కొత్త పాలకవర్గం.. ఘనంగా ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి

అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.





# వినాయక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - దైద రవీందర్

**నల్లగొండ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని శివాజీ నగర్‌లో రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహానికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక, భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులను వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానించి మెమెంటోలు అందజేశారు. చిన్నారులను అభినందిస్తూ భక్తి, సాంస్కృతిక కార్యక్రమాల్లో మరింతగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ఆకుల నాగయ్య, ప్రశాంత్, హేమంత్, యశ్వంత్, రైజింగ్ యూత్ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.





# శాలిగౌరారం డిప్యుటీ తహసీల్దార్ గా మొగిలి విజయ్ శేఖర్

**నల్లగొండ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

శాలిగౌరారం మండల నూతన డిప్యూటీ తహసిల్దార్ గా మొగిలి విజయ్ శేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నేరేడుగొమ్ము తహసిల్దార్ కార్యాలయంలో డీటీగా విధులు నిర్వర్తించి డిప్యూటేషన్ పై శాలిగౌరారం మండల డీ.టి గా వచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన డీ.టీ విజయ్ శేఖర్ కి శుభాకాంక్షలు తెలిపారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడుద్దాం

## - హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ ఆలేరు చైర్మన్ దాసి శంకర్





**ఆలేరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

తన జీవితాన్నే సమాజం కోసం అంకితం చేసిన గొప్ప నాయకుడని,స్వాతంత్ర్య పోరాటం నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఇలా మూడు దశల ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి,పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని హ్యాండ్లూమ్ విమర్శ కోఆపరేటివ్ సొసైటీ ఆలేరు చైర్మన్ దాసి శంకర్ కొనియాడారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాబూజీ 14 వ వర్ధంతి సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14 వ వర్ధంతి సభ సందర్భంగా ఆలేరు పట్టణంలో హ్యాండ్లూమ్ వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆఫీస్ మరియు కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ చింతకింది మురళి,సంఘం కార్యదర్శి గాడిపెల్లి రమేష్,వైస్ చైర్మన్ చింతకింది రంగా, సహాయ కార్యదర్శి బింగి నర్సింహులు, డైరెక్టర్స్ అందె రాములు, ఎలగందుల పద్మ, బేతి భాగ్య,మాజీ కార్యదర్శి ఎలాగందుల రామారుషి చేనేత నాయకులు చింతకింది రామానుజం, రచ్చ హన్మంతు,రేగోటీ వెంకటేష్,గుజ్జ అశోక్ చింతకింది సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమం లో డీజేలకు అనుమతి లేదు

## - అతిక్రమించినచో కఠిన చర్యలు:

## శాలిగౌరారం ఎస్ఐ పి.బాబు

**నల్లగొండ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని శాలిగౌరారం ఎస్ ఐ పి. బాబు సూచించారు.సోమవారం విలేకరుల సమావేశంలో ఎస్ ఐ బాబు మాట్లాడుతూ గణేశ్ మండపాల్లో డీజే సౌండ్ సిస్టం,భారీ శబ్దం చేసే బాక్సులకు అనుమతి లేదని స్పష్టం చేశారు.వినాయక నిమజ్జన కార్యక్రమం లో నిబంధనలు ఉల్లంఘిస్తే డీజే సౌండ్ సిస్టంలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు,ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ ఐ కోరారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# డాక్టర్ చింతకింది మురహరికి వైద్య పండిత అవార్డు

**ఆలేరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు డాక్టర్ మురాహరి 40 సంవత్సరాల నుండి వైద్య సేవలను అందించినందుకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాటి అంజన్ కుమార్ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ మదర్ శ్రీకాంత్ సాగర్ హాస్పిటల్ సిబ్బంది భార్గవి ,కళ్యాణి, అనూష తదితరులు పాల్గొన్నారు.





# ఫామ్‌హౌస్ హరీష్‌రావు సొల్లు కబుర్లు చెబుతున్నారు – ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**ఆలేరు సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)**

ఆలేరు నియోజకవర్గానికి వచ్చి హరీష్‌రావు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో కరెంటు కోతలు ఉన్నాయంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ "హరీష్‌రావు.. ఆలేరు నియోజకవర్గానికి మీరు ఏం ఎలగబెట్టారు?" అని ప్రశ్నించారు. పదేళ్ల పాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్ర నలుమూలలా ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్న మీరు, మీ నాయకులు మా ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు.ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడిన వాతావరణ పరిస్థితులు, ప్రాజెక్టుల్లో నీటి కొరత వంటి అంశాలను కూడా రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలకు విద్యుత్ విషయంలో ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ ముందుకు సాగుతుంటే, దీనిపైనా చిల్లర రాజకీయాలు చేయడం సరికాదన్నారు.గతంలో పార్టీకి చెందిన వారికే మళ్లీ కండువాలు కప్పి, ఆలేరులో ఏదో గొప్ప కార్యక్రమం చేసినట్లు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని వారు విమర్శించారు. గంధమల్ల ప్రాజెక్టును పూర్తి చేయలేదని, ఆలేరు నియోజకవర్గానికి రావాల్సిన నీటి విషయంలో కూడా గత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని అన్నారు.ఆలేరు నియోజకవర్గానికి వచ్చి తపాస్‌పల్లి నీళ్లను తరలించుకుపోయిన చరిత్ర మీది కాదా? అని హరీష్‌రావును ప్రశ్నించారు.కరెంటు సమస్యపై రాజకీయాలు చేయడం సరికాదుఎల్‌నినో ప్రభావంతో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడం వల్ల విద్యుత్ కొరత వంటి పరిస్థితులు ఏర్పడ్డాయని బీర్ల అయిలయ్య అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రయత్నాలు చేస్తోందన్నారు. అయితే ప్రతిపక్షం ప్రజలకు వాస్తవాలను వివరించకుండా రాజకీయ విమర్శలకు దిగడం సరికాదన్నారు.గతంలో ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సబ్‌స్టేషన్‌కు వెళ్లి లాగ్‌బుక్‌లను అడిగినప్పుడు, అక్కడ లాగ్‌బుక్‌లు కనిపించని పరిస్థితి ఏర్పడిందని బీర్ల అయిలయ్య ఆరోపించారు. విద్యుత్ సరఫరాపై గత ప్రభుత్వ హయాంలో జరిగిన విషయాలను ప్రజలు మర్చిపోలేదన్నారు.తమ పదేళ్ల పాలనలో జరిగిన విషయాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీగా అప్పులు చేసి రాష్ట్రంపై భారం మోపారని విమర్శించారు. కాళేశ్వరం, ఫామ్‌హౌస్‌ల వ్యవహారాలపై అసెంబ్లీలో మాట్లాడుతున్నందుకే హరీష్‌రావు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారని అన్నారు.గతంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో రైతులకు 12 గంటల విద్యుత్ మాత్రమే ఇచ్చారని, కానీ ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు.ఆలేరు నియోజకవర్గానికి హరీష్‌రావు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఆలేరు నియోజకవర్గానికి రావడానికి కూడా ఆయనకు నైతిక హక్కు లేదన్నారు.మోటకొండూరులో సమావేశం నిర్వహించిన హరీష్‌రావుకు గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం జరగని కార్యాలయాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. మోటకొండూరులో ఎంఆర్‌ఓ, ఎంపీడీఓ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, డబుల్ రోడ్లు, వంగపల్లి నుంచి మోటకొండూరుకు వెళ్లే అండర్‌పాస్ బ్రిడ్జి వంటి అభివృద్ధి పనులు తమ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న విషయం ఆయనకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉన్న సమయంలో కూడా ముఖ్యమంత్రి



రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు పాలన అందిస్తూ, రైతులు మరియు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోందన్నారు.తమ ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలు, ఫామ్‌హౌస్‌లకు సంబంధించిన అంశాలు ప్రజల ముందుకు వస్తున్న నేపథ్యంలో వాటి నుంచి దృష్టి మళ్లించేందుకు హరీష్‌రావు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు.హరీష్‌రావు ఎన్ని సమావేశాలు పెట్టినా, ఎన్ని మాటలు మాట్లాడినా "ఆలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డా" అని బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు ప్రజలు చైతన్యవంతులని, చిల్లర రాజకీయాలను కాకుండా నియోజకవర్గ అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. గత ప్రభుత్వ పాలన నచ్చకనే ప్రజలు వారిని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని వ్యాఖ్యానించారు.ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడిన పరిస్థితులను అధిగమించేందుకు ప్రజా ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలనే దానిపై ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం మానుకోవాలని హరీష్‌రావుకు సూచించారు.

# చేరాల ప్రకాష్‌కు గౌరవ డాక్టరేట్

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

సాంస్కృతిక, సేవా రంగాల్లో మూడు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్, జానపద గాయకుడు, రచయిత, దర్శకుడు డాక్టర్ చేరాల ప్రకాష్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన సేవలను గుర్తించిన రష్యాకు చెందిన మాస్కో రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. న్యూఢిల్లీలోని మాపిల్ గోల్డ్ ఫైవ్ స్టార్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ఆయన డాక్టరేట్ అందుకున్నారు. 1996లో ఆదర్శ కళానిలయాన్ని స్థాపించి కళాకారులను ప్రోత్సహిస్తున్న చేరాల ప్రకాష్‌కు ఇది ఎనిమిదో గౌరవ డాక్టరేట్. ఈ సందర్భంగా పలువురు కళాకారులు, పోచంపల్లి పాత్రికేయులు, సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.



# రేషన్ డీలర్ల సభ్యత్వ నమోదు కార్యక్రమ నిర్వహణ

**భువనగిరి,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లాలో, భువనగిరి పట్టణ మరియు మండల రేషన్ డీలర్లు భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల,సభ్యత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకోవడం వలన యూనియన్ నాయకులు ప్రభుత్వం నుండి,కొట్లాడి డీలర్ లకు తోడ్పాటు అందిస్తారని అన్నారు.అదే విధంగా విధుల్లో ఉన్న రేషన్ డీలర్ ప్రమాదవశాత్తు చనిపోతే వారికి యూనియన్ తరపున ఆర్థిక సహాయం అందించడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు ఏలగల రాజన్న,మరియు గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి జిల్లా కోశాధికారి ఎడ్ల ఉమా దర్శన్ రెడ్డి,ఉపాధ్యక్షులు చింతల మల్లేశం గారు, మండల ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ మండల కోశాధికారి నిమ్మల రమేష్,యుగేందర్ భాగ్యమ్మ శ్రీనివాస్ రాసాల వెంకటేష్,పిట్టల అశోక్ మామిళ్ళ కృష్ణ, జై వాణి వెంకటేష్,ఎడ్ల ఉమా నారాయణరెడ్డిమంజుల అమృతమ్మ పూస జాంగిర్ బుక్య భాస్కర్, బన్సీలాల్ ఎన్ రాజు,కే,బాలకృష్ణ ఉడుత రమేష్ శివశంకర్ ఎన్ పోశెట్టి,గణేష్ రావు ఎం శేఖర్,నోముల ఆంజనే యులు,బాలు నాయక్ విద్యా నాయక్ మొదలైన రేషన్ డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు లో అక్రమాలను అరికట్టాలని వినతి

**పాలకవీడు, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ నాయకుల జోక్యం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు. సోమవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జరుగు తున్నటువంటి ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కి వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొంతమంది సర్పంచులు అమాయకులైన పేదల దగ్గర డబ్బులు కూడా దండుకుంటున్నారని ఆరోపించారు. అనర్హులకే ఇండ్లను మంజూరు చేస్తూ నిరుపేదలైన ఇల్లు లేని లబ్ధిదారులకు ఇల్లును మంజూరు చేయకుండా, వీళ్ళకి తొత్తులుగా ఉన్న నాయకులకే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని ఇప్పటికైనా ఎంపిడిఓ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు సమగ్ర విచారణ జరిపి నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ పేదల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో వినాయక పూజలు

**నల్లగొండ, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, కాలనీవాసులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## మైల రామలింగయ్యను పరామర్శించిన - ఎమ్మెల్యే వేముల వీరేశం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మైల రామలింగయ్య ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, నార్కట్ పల్లి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్,హాస్పిటల్ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన సర్పంచ్ భరత్ కుమార్

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

స్కూల్,హాస్పిటల్ పరిసరాల్లో ఉన్న పారిశుద్ధ్య పనులను నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరి పోతుల భరత్ కుమార్ పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలకుండా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు భరత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్, షకీల్ పాల్గొన్నారు.




# బాపూజీ సేవలకు జాతీయ గుర్తింపు కల్పించాలి

- హైదరాబాద్‌లో స్మారక కేంద్రం ఏర్పాటు చేయాలి
- జలదృశ్యం మార్గానికి 'కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గ్'గా నామకరణం చేయాలి
- పాఠ్యపుస్తకాల్లో బాపూజీ జీవిత చరిత్రను చేర్చాలి
- చేనేత సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు, త్యాగాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చేనేత సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత కోరారు.బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ పలు డిమాండ్లను ఆయన వెల్లడించారు.హైదరాబాద్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేసి,ఆయన జీవిత ప్రస్థానం, స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం,సామాజిక ఉద్యమాలు,ప్రజాసేవకు సంబంధించిన చరిత్రను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.బాపూజీ నివాసమున్న జలదృశ్యం మార్గానికి 'కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గ్' గా నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన బాపూజీ త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తిని విద్యార్థులు,యువత తెలుసుకునేలా రాష్ట్ర పాఠ్యపుస్తకాల్లో ఆయన జీవిత చరిత్రను చేర్చాలని అన్నారు.తెలంగాణలోని ఏదైనా ఒక జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి ఆయనకు గౌరవం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.జాతీయస్థాయిలో ఆయన సేవలను గుర్తించేలా 'కొండా లక్ష్మణ్ బాపూజీ జాతీయ అవార్డు' ఏర్పాటు చేయాలని సాయినేత సూచించారు.ప్రతి సంవత్సరం సామాజిక సేవ,ప్రజా ఉద్యమాలు,చేనేత రంగం, తెలంగాణ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన వారికి ఈ పురస్కారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.97 ఏళ్ల వయసులోనూ ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దీక్ష చేపట్టి ఉద్యమ స్ఫూర్తిని చాటిన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని సాయినేత పేర్కొన్నారు. ఆయన సేవలకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. పద్మ పురస్కారాల నిబంధనలను పరిగణనలోకి తీసుకుంటూనే, బాపూజీ విశిష్ట సేవలను గుర్తించే అవకాశాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.బాపూజీ ఆశయాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా స్మారక కేంద్రం, జాతీయ అవార్డు, జిల్లాకు నామకరణం తదితర కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టాలని యలగందుల సాయినేత కోరారు.

## గణనాథుడికి భక్తిశ్రద్ధలతో సామూహిక హోమం..

- ముక్కంటి తనయుడికి విశేష పూజలు

**హాలియా, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**



లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద సోమవారం దంపతులు సామూహికంగా గణపతి హోమం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలు 29 వసంతాలు పూర్తి చేసుకుని, 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని కమిటీ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో విశేష గణపతి హోమాన్ని నిర్వహించారు.వేద పండితుల వైదిక మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల దివ్య ధ్వనుల నడుమ హోమ క్రతువు శాస్త్రోక్తంగా,కన్నులపండువగా సాగింది.ఈ ఆధ్యాత్మిక వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నెరవేర్చారు.పవిత్ర హోమ గుండం వద్ద గణపయ్య దివ్యనామ స్మరణతో ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. హోమ కార్యక్రమం ముగిసిన అనంతరం విచ్చేసిన భక్తజనానికి నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రతి ఏటా భక్తులు,స్థానికులు అందిస్తున్న అపూర్వ సహకారంతోనే ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. ముప్పై ఏళ్ల సుదీర్ఘ మైలురాయిని చేరుకున్న శుభవేళ,ఈ ఏడాది ఉత్సవాలను మరింత ఆధ్యాత్మిక నిష్ఠతో,వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పొట్టుముత్తు అంజయ్య,పద్మావతి, మంచుకొండ ప్రభాకర్, అనంతలక్ష్మి,మిర్యాల గోపి, సరిత,కర్నాటి గురునాథం, జీవిత,శివయ్య,బచ్చు కొండల్, పోలిశెట్టి యాదయ్య, నిర్మల, ప్రవీణ్,భాస్కర్,నీలిమ,ఉప్పల శ్రీనివాస్,రాజేశ్వరి,జ్యోతి, మహేష్,వెంకటేష్,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.




# నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

## - చిన్నకొండూరు బొమ్మల చెరువు వద్ద పనుల తనిఖీ

## - లోటుపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలి

## - అధికారులకు జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**



వినాయక నిమజ్జనోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని చిన్నకొండూరు గ్రామ బొమ్మల చెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాన్ని సోమవారం డీఎస్పీ పి.మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఘాట్ వద్ద రక్షణ బారికేడ్ల నిర్మాణం, క్రేన్ల ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, అత్యవసర వైద్య శిబిరాల సదుపాయాలను ఎస్పీ స్వయంగా పర్యవేక్షించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. నిమజ్జనం రోజున విగ్రహాల ఊరేగింపుతో పాటు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఘాట్ సమీపంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఐ జి.మన్మధ కుమార్, స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామాని సత్యనారాయణ మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణానికి చెందిన నామాని సత్యనారాయణ మృతి చెందడం అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో నిర్వహించిన సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్, సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర కుమార్ వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొడ్డు గోపాల్ గౌడ్, అడ్వకేట్ వనం జగదీశ్వర్, బొడ్డుపల్లి కృష్ణ, పగిడిమర్రి నాగరాజు, భవనీ శ్రీదర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వేంపాడులో ఉచిత వైద్య పరీక్షలు





**నిడమనూరు, సెప్టెంబర్21(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలోని వేంపాడు గ్రామంలోని సబ్ సెంటర్ లో సోమవారం జిల్లా క్షయనివారణ సంస్థ, నల్గొండ టీబీ అలర్ట్ ఇండియా



డి.రామ్ బాబు ఆధ్వర్యంలో మొబైల్ ఎక్స్రే క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా వేంపాడు సర్పంచ్ ,బుర్రిస్వాతి పరమేష్ ,నిడమనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. అరవింద్ లు ప్రారంభించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్నవారికి టీబీ నిర్ధారణ అయిన వారికి ఉచితంగా ఎక్స్రేలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంఓ, సర్పంచ్ బుర్రి స్వాతి పరమేష్, ఎంఎల్‌హెచ్‌పి,సూపర్ వైజర్లు, ఏఎన్ఎం యునిక్,ఆశావర్కర్లు బారెడ్డి అనుషారెడ్డి,మంగ,పద్మ,ఎల్లమ్మ, తదితరులు,పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో యువజన జేఏసీ "మహా అన్నదానం"

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలోని యువజన జేఏసీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని, ఉత్సవాల సందర్భంగా ప్రజలందరూ ఐకమత్యంతో పాల్గొనడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బాత్క లింగస్వామి యాదవ్, కర్ణాటి వరలక్ష్మి, నరసింహ, రాపోలు కావ్య వేణు, మాజీ కౌన్సిలర్ గుండు మధు, కర్నాటి రవీందర్ హాజరయ్యారు. యువజన జేఏసీ సభ్యులు బోగ కిరణ్, గంజి మధు, గంజి రాజు, సబ్బని అశోక్, ఏల శ్రీశ్రీ, సాయి, అప్పా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాలకూరి నరేష్, గట్టిగుండ్ల లింగస్వామి, దాసరి ఉదయ్, గడ్డం శ్రీకాంత్, ఓరుగంటి శివ లను ప్రభుత్వ విప్, వేముల వీరేశం వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గడ్డం పశుపతి పాల్గొన్నారు.

# అజ్మాపురంలో గణనాథుని దర్శించుకుని, మహా అన్నదానం నిర్వహించిన బిఆర్ఎస్ నేత వడ్త్యా రమేష్ నాయక్



**పి ఏ పల్లి, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గం, పి.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామ పంచాయతీలో కొలువైన శ్రీ గణనాథుడిని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకుడు వడ్త్యా రమేష్ నాయక్ దర్శించుకున్నారు. సోమవారం గణనాథుడి చెంత జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో





ఆయన పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ నాయక్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం వడ్త్యా రమేష్ నాయక్ ఆధ్వర్యంలో భక్తులకు, గ్రామ ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఇరగదిండ్ల గోవర్ధన్, అఖిల్ ,ఘనపురం శంకర్, బొడ్డుపల్లి వెంకన్న, మురళి ,ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**హాలియా,సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)**

తెలంగాణ మలిదశ ఉద్యమ నేత,స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను హాలియా మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.సంఘ అధ్యక్షుడు డాక్టర్ కుకుడాల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, సభ్యులు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుకుడాల ఆంజనేయులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బహుజనుల హక్కుల కోసం తన జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా పద్మశాలి సమాజం కార్యాచరణ రూపొందించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నమాని సుధాకర్, గౌరవ సలహాదారులు కొంగరి రమణయ్య,కొంగరి రవి, యువజన సంఘం అధ్యక్షుడు గద్దె నాగరాజు,నాయకులు గుజ్జరి నవీన్,మూషిణి యాదగిరి, అయిటి పాముల హరిబాబు,రాము,గడ్డం కృష్ణయ్య,నమాని ఆనంద్ తది తరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుపై సమగ్ర విచారణ జరపాలి

## - తహసీల్దార్‌కు తక్కెళ్లపహాడ్ గ్రామస్థుల వినతిపత్రం

**నల్లగొండ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



శాలిగౌరారం మండలం తక్కెళ్లపహాడ్ గ్రామంఎలో డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుతో పాటు గతంలో తమకు కేటాయించిన ప్లాట్ల వ్యవహారంపై



సమగ్ర విచారణ జరిపి అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్థులు శాలిగౌరారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. 200304 సంవత్సరాల్లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గ్రామంలోని నిరుపేదలకు ఒక్కొక్కరికి 150 గజాల చొప్పున ప్లాట్లు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం 2013 నుంచి 2017 వరకు సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామానికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోదాల రాంబాబు, వేర్పుల రాము, వేరుపుల రమేష్, అనంతోజు బ్రహ్మాచారి, పులిగిల్ల యాదగిరి, పులిగిల్ల బాలయ్య, చొక్కాల గోవిందమ్మ, తిరుపారి నరేష్, తిరుపారి పార్వతమ్మ, తిరుపతి రామ్మూర్తి, రావుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పోషకాహారంపై శ్రద్ధ వహించాలి



**చింతలపాలెం, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :**

పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా చింతలపాలెం మండలంలోని ఎర్రకుంట తండా - 1 అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ స్థాయి పర్యవేక్షణ కమిటీ (ఏఎంసిఎస్) ఏర్పాటు, బలోపేతంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు మూడో నెలలోనే అంగన్‌వాడీ కేంద్రం లేదా ఏఎన్ఎం వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పౌష్టికాహారం, శిశువుల ఆరోగ్యం, పుట్టిన వెంటనే శిశువు బరువు నమోదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి, హెచ్ఎం కళావతి, పంచాయతీ కార్యదర్శి నాగమణి, అంగన్‌వాడీ టీచర్ నగ్మా, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో చింతలపాలెం జట్టుకు ద్వితీయ స్థానం

**చింతలపాలెం, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :**



గరిడేపల్లి మండలంలో జరిగిన హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయి అండర్-17 బాలుర కబడ్డీ క్రీడా పోటీల్లో చింతలపాలెం మండల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి (ఎంఈఓ) నారపరాజు శ్రీనివాస్ విజేతలకు మెడల్స్ ప్రదానం చేసి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు భవిష్యత్తులో మరింత శ్రమించి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో సైతం సత్తా చాటి మండలానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించి, వారికి మెరుగైన శిక్షణ అందించిన మండల వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు (పీఈటీలు) ఉస్మాన్ షేక్, ఇందిరాల క్రాంతి కుమార్, షేక్ రియాజ్, వీరభద్రంలను ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, జట్టు విజయానికి కీలక పాత్ర పోషించిన కోచ్‌లు నరసింహ రెడ్డి, కార్తీక్‌లను శాలువాలతో సత్కరించారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పీఈటీలు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలను కాపాడేందుకు... ఎమ్మెల్యే భగీరథ యత్నం...!

- వాచ్యతండా లిఫ్ట్ కోసం 3 లక్షల సొంత నిధులతో తాత్కాలిక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు
- లిఫ్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి మాధవి
- ఎమ్మెల్యే చొరవకు రైతుల హర్షం





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 21,(ప్రజాజ్యోతి ):**

ఒకవైపు ఎల్ నినో ప్రభావం.. మరోవైపు చెంతనే మూసీ నది.. దానిపై కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఎత్తిపోతల పథకం... కానీ సరైన పర్యవేక్షణ కరువై.. ట్రాన్స్ఫార్మర్ దొంగల పాలై... లిఫ్ట్ పరిధిలో 500 ఎకరాల్లో సాగు చేసిన పంటలు సాగునీరందక ఎండిపోయే దుస్థితిని చూసి... చలించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బీఎల్ఆర్ ) నెలకు లక్ష రూపాయల అద్దె చెల్లించేలా తాత్కాలిక ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటుచేసి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించడం తోపాటు, విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు... లిఫ్ట్ ను ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి, కుమారుడు ఈశ్వర్ గణేష్ లు సోమవారం పునః ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు 500 కోట్ల రూపాయల వ్యయం తో 500 ఎకరాల ఆయకట్టు మూసీ నది పై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. తదనంతర కాలంలో పర్యవేక్షణ లోపంతో ట్రాన్స్ ఫార్మర్ ను గుర్తుతెలియని దుండగులు అపహరించకపోయారు. దీంతో మూసిలో నీరు ఉన్నప్పటికీ చెంతనే ఉన్న వాచ్యతండా, బొల్లిగుట్టతండా,తేట్టే కుంట వజీరాబాద్ సెంటర్ తదితర గ్రామాల పరిధిలోని 500 ఎకరాల ఆయకట్టు సాగునీరు లేక పంటలు ఎండిపోయే దుస్థితి నెలకొంది. గత రెండేళ్ల సకాలంలో వర్షాలు పడటంతో వ్యవసాయం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు కానీ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నడుమ సాగు చేపట్టిన రైతులు సకాలంలో సాగు నీరందక పంటలు ఎండిపోయే దుస్థితి నెలకొనడంతో విషయాన్ని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కు వివరించగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి కొత్తగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేలా నిధులు మంజూరు చేయించినప్పటికీ ఆ ప్రక్రియ ఆలస్యం అవుతుందేమోనన్న పరిస్థితుల్లో నెలకు లక్ష రూపాయలు అద్దె చెల్లించే విధంగా తాత్కాలిక ట్రాన్స్ ఫార్మర్ ను హుటాహుటిన ఏర్పాటు చేసి, లిఫ్ట్ మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ఎత్తిపోతల పథకాన్ని సిద్ధం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యేఅందుబాటులో లేకపోగా, ఆయన సతీమణి మాధవి, కుమారుడు ఈశ్వర్ గణేష్ లు రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు వెంటరాగ లిఫ్ట్ ను పునః ప్రారంభించడంతో పంట పొలాలకు సాగునీరు కొనసాగింది. తమ పరిస్థితిని గమనించి లిఫ్ట్ కు నూతన ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించడమే కాకుండా, ఎండుతున్న పొలాలను కాపాడేందుకు మూడు నెలల పాటు మూడు లక్షల రూపాయలు వెచ్చించి యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి సాగునీరు అందించిన తీరుపట్ల ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లావూరి సుజాత రవి నాయక్, సైదా నాయక్,మంగ్తా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొర్ర నాగునాయక్, రవితేజ, గాజుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నిదానపల్లి పైలెట్ గ్రామంగా సమగ్ర భూ రీ-సర్వేకు శ్రీకారం

**రామన్నపేట, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమం రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నారపాక మాధవి యాదయ్య, మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, ప్రతి ఎకరా భూమికి స్పష్టమైన హద్దులు నిర్ణయించి రైతులకు భరోసా కల్పించేందుకే ఈ రీ-సర్వే చేపడుతున్నామని తెలిపారు. రైతులందరూ సహకరించి తమ భూముల పత్రాలతో సర్వేలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఆర్ఐ శోభ, సర్వేయర్ సోనీ, జూనియర్ అసిస్టెంట్ సుగుణాకర్, జీపీఓ లక్ష్మీదేవి, లైసెన్స్ సర్వేయర్ నవీన్ మరియు గ్రామానికి చెందిన రైతులు బొడిగ రంగయ్య, గుత్తా సుధాకర్ రెడ్డి, కదారి ఆంజనేయులు, వర్కల రవి, వర్కాల చంద్రయ్య, నారపాక రమేష్, నారపాక రాజు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానమే మహాసేవ

- జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు

గుండు రామాంజి గౌడ్

**గరిడేపల్లి,సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

అన్నదానం మహాదానమని జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్ అన్నారు. మండలంలోని రాయినిగూడెం లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గణనాథుడిని దర్శించు కునేందుకు వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు అన్నప్రసాదాన్ని ఆప్యాయంగా వడ్డించారు. ఈ సందర్భంగా రామాంజి గౌడ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో భక్తులకు అన్నప్రసాదం అందించడం గొప్ప సేవా కార్యక్రమమన్నారు. అన్న దానం ద్వారా భక్తులకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషం గా ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవం తం చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువతను అభినందించారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పిడమర్తి నాగరాజు,గుండెపంగి శ్రీనివాస్, పిడమర్తి వెంకటేశ్వర్లు,ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత,భక్తులు పాల్గొన్నారు.



# టంగుటూరులో మెగా హెల్త్ క్యాంప్

**ఆలేరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో సర్పంచ్ జూకంటి అనిల్ మరియు హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్ ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ వారి సహకారంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ హెల్త్ క్యాంపు నిర్వహించామని ప్రజల సహకారంతో ప్రతి ఆరు నెలలకు ఓసారి హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని అన్నారు. ఈ హెల్త్ క్యాంప్ లో అనేక రకాల వ్యాధులకు మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ క్యాంపు కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపల్లి అక్షయ రాజు, వార్డు మెంబర్లు బండి రమేష్, జన్నే రవి, కవిడే మహేందర్, కల్లెపు సుభాష్, చేనేత సహకార సంఘం డైరెక్టర్ అందే రాములు, మాజీ కార్యదర్శి ఎలగందుల రామబుషి టంగుటూరు గ్రామస్తులు వందలాదిమంది ఈ మెగా హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.



# మిత్రసేన ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ

**నల్లగొండ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి, ప్రతినిధి)**

కట్టంగూరు మండలం లో కోట మైసమ్మ బజార్2లో మిత్రసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దాతలు పొడిచేటి మానస, అయితగోని యాదయ్య జ్ఞాపకార్థం ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందని మిత్రసేన నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, భక్తులకు మరియు మిత్రసేన సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, వార్డు సభ్యులు కానుగు శ్రీను, అయితగోని సైదులు, కట్టంగూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి అయిత గోని మల్లికార్జున్ పొడిచేటి రజనీకాంత్, పొడిచేటి శ్రీకాంత్ రాజేశ్వరి, అయిత గోని ఎల్లమ్మ అయిత గోని సతీష్, భార్గవి, నాగోజు సత్యవతి, పోగుల యాదగిరి శివ శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించి, నివాళులర్పించిన దేవరకొండ

## - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్









**దేవరకొండ, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు నామని సత్యనారాయణతో పాటు ఇటీవల మృతి చెందిన స్థానికుల కుటుంబ సభ్యులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తొలి దశ ఉద్యమకారుడు నామని సత్యనారాయణకు నివాళులు: దేవరకొండ పట్టణంలోని సాయిశివ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు నామని సత్యనారాయణ దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తెలంగాణ ఉద్యమంలో ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. చోళ్ళేటి భాస్కరాచారి కుటుంబానికి పరామర్శ: పట్టణంలోని 16వ వార్డుకు చెందిన మాజీ స్వర్ణకారి సంఘం అధ్యక్షుడు చోళ్ళేటి భాస్కరాచారి ఇటీవల మృతి చెందగా, ఎమ్మెల్యే బాలు నాయక్ వారి నివాసానికి వెళ్లారు. భాస్కరాచారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పాతనబోయిన భారతమ్మ కుటుంబానికి ఓదార్పు: దేవరకొండ పట్టణం 14వ వార్డుకు చెందిన పాతనబోయిన భారతమ్మ మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే, వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శోకతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో మృతుల కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు ముఖ్య నాయకులు పున్న వెంకటేశ్వర్లు, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, దొండేటి మల్లారెడ్డి, సన్నాయిల ఉమామహేశ్వర్ యాదవ్ మరియు ఆయా వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథా.. ప్రజలందరినీ చల్లగా చూడయ్యా: మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

- చర్ల తండాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు, మహా అన్నదానంలో పాల్గొన్న రవీంద్ర కుమార్
- సేవాభావాన్ని, మానవతా విలువలను పెంపొందించేలా పండుగలు ఉండాలని పిలుపు





**నేరడుగోమ్ము, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి) :**

ప్రజలందరినీ చల్లగా చూడాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సిరి సంపదలు వెల్లివిరియాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు. సోమవారం నేరడుగొమ్ము మండలం చర్ల తండాలో జరుగుతున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. అన్నదానం మహాదానమని, భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. పండుగలు కేవలం భక్తి, ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా.. సమాజంలో సేవాభావాన్ని, మానవతా విలువలను పెంపొందించేలా ఉండాలని పిలుపునిచ్చారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. చర్ల తండాలో మహా అన్నదాన కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ఉషా దయాకర్ రావు ని, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను మరియు నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమార్, మాజీ పాస్క్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, బొడ్డు గోపాల్ గౌడ్, అరేకంటి రాములు, పల్స వెంకటయ్య, దాసు, అరేకంటి విజయ్, కుంటిగోర్ల నాగరాజు, వడత్య బాలు, బొడ్డుపల్లి కృష్ణ తదితర స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగం చిరస్మరణీయం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధులు, పద్మభూషణ్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేట పట్టణ కేంద్రంలోని బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కోసం తన మంత్రి పదవినే త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. బాపూజీ చూపిన మార్గం, చేసిన సేవలు నేటి తరానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమన్నారు. వారి ఆశయాలను కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గుత్త నర్సిరెడ్డి, జెల్లా వెంకటేష్ , శంబాల వెంకటేష్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోచంపల్లి పీఏసీఎస్ పగ్గాలు చేపట్టిన కొత్త పాలకవర్గం





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సహకార అధికారి నాగార్జున, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సురేష్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పీఏసీఎస్ చైర్మన్‌గా పాక మల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్‌గా కొట్టం కరుణాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా సామల రాజిరెడ్డి, గుండ్ల వేణు, రావుల అనిల్, వరాల రామచంద్ర రెడ్డి, చెక్క వెంకటేశం, దేశాట్ల మల్లేష్, ఆర్ల ఐలయ్య, యట కైలాసం, పవిరాల లింగమ్మ, రామవత్ చంద్రు, శ్రీపల్లి రాములమ్మ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రైతులకు అవసరమైన సేవలను మరింత మెరుగ్గా అందిస్తూ పీఏసీఎస్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీకి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు వంగురి పాండు, కాంగ్రెస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మొక్కలు నాటిన రైల్వే రక్షక దళం

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి):**



రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో సోమవారం ఘనంగానిర్వహించారు. నల్గొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేందర్ గౌడ్ ఆదేశాల మేరకు రైల్వే ఎఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బారావు మాట్లాడుతూ రైల్వే ప్రయాణికుల భద్రత కోసం రైల్వే రక్షక దళం 24 గంటలు సేవలందిస్తున్నా మన్నారు. రైల్వే ఆస్తుల పరిరక్షణతో పాటు రైల్వే ప్రయాణికుల రక్షణ కోసం పాటు పడుతున్నామన్నారు. రైల్వే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పచ్చదనం పెంపొందిం చేందుకు అంతాసహకరించా లన్నారు. ఈకార్యక్రమంలో రైల్వే కానిస్టేబుళ్లు ఎన్కె మీనా, ఆర్ జ్యోతి, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండ టౌన్ 5వ వార్డులో శ్రీ గణనాథుని పూజల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలోని 5వ వార్డులో కొలువైన శ్రీ గణనాథుని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ నాయక్ దర్శించుకున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వార్డులో ఏర్పాటు చేసిన గణేశుడి మండపానికి విచ్చేసిన ఆయన, స్వామి వారికి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వడ్త్య రమేష్ నాయక్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండి, అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా రమేష్ నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నేనావత్ నరసింహ నాయక్, భగవాన్, జీవన్, బాబురం లతో పాటు వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గరుడ సిల్క్ నూతన వస్త్రాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

## - హైదరాబాద్ తరహా లో అతి పెద్ద షాపింగ్ మాల్ భువనగిరి లో ఏర్పాటు చేయడం శుభ సూచకం

**భువనగిరి,సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**

భువనగిరి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గరుడ వస్త్ర సిల్క్స్ షాపింగ్ మాల్ ను ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించి షాపింగ్ మాల్ ఓనర్ జక్కా రాఘవేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటవడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పట్టణ అభివృద్ధికి దోహదపడు తుందని అతి తక్కువ ధరలకే హైదరాబాద్ తరహాలో భువనగిరి లో వస్త్రాలు దొరకడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమం లో రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాజ్యోతి

మంగళవారం 22 సెప్టెంబర్ 2026

# భక్తిభావంతో వినాయక నవరాత్రులు

## - డీజేలకు దూరంగా.. భక్తిశ్రద్ధలతో వేడుకలు

## - డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

వినాయక నవరాత్రి ఉత్సవాల ను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకో వాలని కోదాడ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి సూచించారు.సోమవారం గరిడేపల్లి మండలం కీతవారి గూడెం గ్రామంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడు తూ ఉత్సవాలు ఆధ్యాత్మికత, భక్తిభావంతో కొనసాగాలని సూచించారు.యువత పోలీసు శాఖకు సహకరిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బాధ్యతాయు తంగా వ్యవహరించాలని కోరారు.డీజేలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని స్పష్టం చేశారు.భక్తులు, మహిళలు,వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించు కోవాలని కోరారు.అనంతరం వినాయక యూత్ కమిటీ సభ్యులు డీఎస్పీ శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్,వినాయక యూత్ సభ్యులు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.



# అన్నదానంతో సేవా స్ఫూర్తి

## - ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

**గరిడేపల్లి,సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

అన్నదానంతో సేవా స్ఫూర్తి ద్వారక యూత్ చాటుకున్నారని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కల్మల్ చెరువు గ్రామంలో దాతల సహకారంతో ద్వారక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణపతి మండపంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. యువత ఐక్యంగా ముందుకు వచ్చి సామాజిక సేవా కార్యక్రమా ల్లో భాగస్వాములు కావడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ అందరూ సహకరించాలని కోరారు.అన్నదాన కార్యక్రమానికి జిల్లా సత్య నారాయణ,పాశం అరుణ అమరారెడ్డి, మూలగొండ్ల రవీందర్‌రెడ్డి, బొల్లగాని వెంకన్న గౌడ్,శీతలతండా సర్పంచ్ లఘుపతి,రాజుగారి రైస్‌మిల్ యాజమాన్యం తదితర దాతలు సహకరించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మూలగుండ్ల సీతారాం రెడ్డి,ద్వారకా యూత్ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజావాణి.. పరిష్కారాల మాటేంటి?

## - అర్జీలకే పరిమితం - జాడలేని జవాబుదారీతనం..

## పెండింగ్‌లోనే ఫిర్యాదులు





**చింతలపాలెం, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :**

మండల స్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే సదుద్దేశంతో నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమం చింతలపాలెంలో లక్ష్యానికి ఆమడదూరంలో నిలుస్తోంది. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా ఈ కార్యక్రమం కేవలం అర్జీల స్వీకరణకే పరిమితమవుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదుల పరిష్కారంపై అధికారుల ఉదాసీన వైఖరితో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశతో ప్రజావాణికి వస్తున్న ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖలకు పంపడం మినహా, వాటి పురోగతిని పర్యవేక్షించే నాథుడే కరువయ్యాడు. ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి? అందులో ఎన్ని పరిష్కారమయ్యాయి? పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని? అనే కనీస సమాచారాన్ని వెల్లడించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. దీనికి తోడు, ప్రజావాణికి తప్పనిసరిగా హాజరుకావాల్సిన పలువురు అధికారులు దుమ్మా కొడుతుండటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గైర్హాజరవుతున్న అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో ఉన్నతాధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా కార్యక్రమం నిర్వహించే ప్రాంగణంలో కనీస సౌకర్యాలు లేకపోవడం అర్జీదారులకు శాపంగా మారింది. ఎవరికి ఫిర్యాదు చేయాలో సూచించే బోర్డులు గానీ, కొత్తగా వచ్చే వారికి మార్గనిర్దేశం చేసేందుకు ఒక హెల్ప్‌డెస్క్ గానీ ఏర్పాటు చేయకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే సామాన్యులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.

# క్రిస్టల్ టౌన్ షిప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్, మేనేజర్ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో గణపతి వద్ద అన్నదానం





**భువనగిరి,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి)**

భువనగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రిస్టల్ టౌన్ షిప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్,మేనేజర్ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో, వినాయక మండపం వద్ద అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా వినాయక మండపం యూత్ వారు మాట్లాడుతూ,కుల మతాలకు అతీతంగా అబ్దుల్ అలీం గణపతి వద్ద అన్న దానం చేయించడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన హిందూ ముస్లిం ల మధ్య సోదర భావం ఏర్పడుతుందని వారికి కాలనీ వాసుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే అలీం మాట్లాడుతూ తెలంగాణ లో గంగ జమున తహేజీబ్ కొనసాగు తుందని ముఖ్యం గా భువనగిరి పట్టణం లో అన్ని కులాల మతాల వారు కలిసి అన్ని పండుగలు నిర్వహించడం జరుగు తుందని అందులో భాగంగానే వినాయకుడి వద్ద అన్న దానం నిర్వహించడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమం లో గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ 30,మరియు 31వ,వార్డు కౌన్సిలర్ లు లయాఖ్ అహ్మద్,సుమయ్య తబస్సుం షఫీఖ్ అహ్మద్ పోతంశెట్టి శ్రీను,అమర్ వెంకటేష్ శ్రీశైలం, ఆరిఫ్ ఫహీం,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవలో సైదమ్మ స్మృతి

## - గడ్డిపల్లిలో 10 సిమెంట్ బెంచీలు ఏర్పాటు



**గరిడేపల్లి,సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

గ్రామస్తుల సౌకర్యార్థం సలిగంటి సైదమ్మ జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు రూ.30 వేల విలువైన 10 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు.సలిగంటి వీరయ్య,కుమార్తె కొలిపాక అరుణ,మనవళ్లు జగదీష్, వంశీకృష్ణల ఆధ్వర్యంలో గడ్డిపల్లి సెంటర్,బ్యాంకు, హైస్కూల్ తదితర ప్రాంతాల్లో బెంచీలు ఏర్పాటు చేశారు. ప్రజలు, వృద్ధులు,మహిళలు, విద్యార్థులు విశ్రాంతి తీసుకునేం దుకు ఇవి ఉపయోగ పడనున్నా యి.ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ కార్య క్రమంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను అభినందించారు.

# కళాశాల గ్రౌండ్ ఆ.. లేక డంపింగ్ యార్డ్ ఆ...

- జనరేటర్ , ట్రాన్స్ఫార్మర్ కోసం విద్యానగర్ వెళ్లే తోవ్వ కబ్జా..!
- గరుడా షాపింగ్ మాల్ ఓపెనింగ్ సందర్భంగా భారీ ట్రాఫిక్ జాం..!
- ప్రయాణికులు అవస్థలు.. తీవ్ర ఇబ్బందులు...!
- పార్కింగ్ స్థలం లేకున్నా పర్మిషన్ లు ఇచ్చిన మున్సిపాలిటీ










**భువనగిరి,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం రోజు ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి చేతులమీదుగా ప్రారంభ మైన గరుడ వస్త్ర సిల్క్ షాపింగ్ మాల్ ఓపెనింగ్ సందర్భంగా భువనగిరి పట్టణంలో భారీ ట్రాఫిక్ జాం..? సుమారు మూడు గంటల పాటు ట్రాఫిక్ జామ్,కావడంతో రాకపోకులకు ఇబ్బంది ప్రయాణికుల అవస్థలు..? షాపింగ్ మాల్ ఓపెనింగ్ సందర్భంగా తొమ్మిది రూపాయలకే చీర అనడంతో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై షాపింగ్ చేసేందుకు ఎగబడడంతో తోపులాట మహిళలకు దెబ్బలు.. చిన్నపిల్లల తల్లుల అవస్థలు.. పట్టించుకోని షాపింగ్ మాల్ యజమాన్యం. షాపింగ్ మాల్ ఓపెనింగ్ సందర్భంగా విద్యానగర్ కు వెళ్లే తొవ్వను కబ్జా చేసి జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ ను పెట్టి కబ్జా చేసిన షాపింగ్ మాల్ యజమాన్యం..? విద్యా నగర్ వెళ్లే తోవ్వను కబ్జా చేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తోవ్వను కబ్జా చేసి జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ ను పెట్టిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపాల్ కమిషనర్ , చైర్మన్ ,వైస్ చైర్మన్. తొవ్వను కబ్జా చేయడం వెనుక మున్సిపల్ అధికారుల హస్తం ఉందా.. లేదా అనే అనుమానం భువనగిరి పట్టణంలో చర్చనీ యాంశంగా మారింది.ఇప్పటికైనా విద్యానగర్ వెళ్లే తోవ్వను కబ్జా చేసిన షాపింగ్ యజమానులపై చర్య తీసుకోవాలని ,కబ్జా చేసిన స్థలంలో ఏర్పాటు చేసిన జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ ని తొలగించాలని పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతు న్నారు.ముఖ్యంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గరుడ షాపింగ్ మాల్ యజమాన్యం చెత్తా చెదారం వేయడం ఏమిటి..! ఇది కళాశాల ప్రాంగణమా లేక మున్సిపాల్ డంపింగ్ యార్డ్ ఆ అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కళాశాల విద్యార్థులు.

## ప్రజాపాలనలో విద్యుత్ సమస్యపై వినతి



**నిడమనూరు, సెప్టెంబర్21 (ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఎంపిడిఓ ఇమామ్ అధ్యక్షతన జరిగిది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటక గూడెం గ్రామానికి ప్రజలు గుంటికగూడెం గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ కావాలని ప్రజావాణి లో ఎంపిడిఓ ఇమామ్,తహశీల్దార్ జంగాల కృష్ణయ్య లకు వినతి పత్రం అందజేశారు. . సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక్క అర్జీ మాత్రమే అందినట్లు తెలియజేశారు.వారి వెంట వివిధ మండల స్థాయి అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా అన్నదానం అభినందనీయం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

కులమతాలకు అతీతంగా అన్నదానం నిర్వహించడం అభినంద నీయమని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని 31వ వార్డు తిరుమలనగర్ రోడ్డు నంబర్ 31లో ఎస్పీ నరసింహ స్పెషల్ గన్‌మెన్ నాగుల్‌మీరా సమీనా ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముస్లింలు సైతం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అన్నదానం చేయడం మతసామరస్యానికి చక్కని నిదర్శనమన్నారు.ప్రజలంతా సోదర భావంతో పండుగలను జరుపుకోవాలని, వినాయక నవరాత్రి వేడు కలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



## మట్టి గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అధికారులు

**త్రిపురారం సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

త్రిపురారం మండల కేంద్రంలోని 10వ వార్డులో ప్రతిష్ఠించిన మట్టి గణపతి విగ్రహాన్ని మండల విద్యాశాఖ అధికారి రవి గారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చింతపల్లి వనిత గారు, సి హెచ్ ఓ వాసుదేవరెడ్డి గారు, సూపర్వైజర్ పుట్ట గోపాల్ రెడ్డి గారు, త్రిపురారం ఉప సర్పంచ్ అనుముల నాగమణి - పాపిరెడ్డి గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు హానికలుగకుండా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడం అభినందనీయమని వారు తెలిపారు. మట్టి విగ్రహాల వల్ల పర్యావరణానికి, నీటి వనరులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ స్టాఫ్, 10వ వార్డు సభ్యుడు నల్లగంటి శివన్ (విగ్రహదాత) , కమిటీ సభ్యులు ప్రశాంత్, అరవింద్, మహేష్, సురేష్, తదితరులు పాల్గొన్నార.



